www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 26 అక్టోబర్ 2023
5
అన్నమయ్య



31న మెగా జాబ్‌మేళా : ఎంపిడిఒ



మాట్లాడుతున్న ఎంపిడిఒ షబ్బీర్ అహ్మద్

ప్రజాశక్తి-వాల్మీకిపురం

ఈ నెల 31వ తేదీ ఉదయం 9 గంటలకు స్థానిక ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, పీలేరు ఎమ్మెల్యే చింతల రామ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్‌మేళాను విజయవంతం చేయా లని ఎంపిడిఒ షబ్బీర్ అహ్మద్ తెలిపారు. బుధవారం స్థానిక ఎంపిడిఒ కార్యా లయంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్ మేళాలో 15 కంపెనీలు పాల్గొంటాయని, నిరుద్యోగ యువతీ, యువకులు ఈ జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 18 సంవత్సరాల లోపు ఉండి 28 ఏళ్లకు పైబడిన వారు ఇంటర్వ్యూకు హాజరు కావాలని, అభ్యర్థులు ముందుగా వాలంటీర్ల వద్ద తమ పేర్లను నమోదు చేసుకొని, విద్యార్హత జిరాక్స్ పత్రాలు, ఆధార్ కార్డు, రెండు ఫోటోలను తమ వెంట తెచ్చుకో వాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షపై దృష్టి సారించాలి : కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

ప్రజాశక్తి-రాయచోటి

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ, జిజిహెచ్, తదితర వాటికి వైద్యులు చేసిన రెఫెరల్స్ మీద దృష్టి సారించాలని కలెక్టర్ గిరీష అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో మెడికల్ ఆఫీసర్స్, మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపిడిఒలు, తదితర అధికారులతో జగనన్న ఆరోగ్య సురక్ష (గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో) తదితర అంశాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 2941 పేషంట్లను జిజిహెచ్ తదితర వాటికి రెఫెరల్స్ పంపినట్లుగా తెలుస్తోందని, వారందరినీ ఎఎన్ఎంలకు మ్యాప్ చేయాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మంచి వైద్యులు ఉంటే రెఫెరల్స్ అవసరం లేదని తెలిపారు. జిల్లాలో చాలామంది ఆరోగ్యశ్రీ యాప్ డౌన్‌లోడ్ చేసుకున్నారని అయితే వాటిలో లాగిన్ అవ్వలేదని పేర్కొన్నారు. డౌన్‌లోడ్ చేసుకున్న వారందరూ లాగిన్ అయ్యేలా చర్యలు తీసుకో వాలని ఎంపిడిఒలను, మండల స్పెషల్ ఆఫీసర్లను ఆదేశించారు. అనంతరం గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో మీద సమీక్షిస్తూ వ్యాలిడేషన్ మీద దృష్టి సారించాలని, తప్పులు లేకుండా గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో డిఎంహెచ్ఒ కొండయ్య, మెడికల్ ఆఫీసర్లు, ఎంపిడిఒలు, మండల స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

ప్రత్యేక హోదా కాంగ్రెస్‌తోనే సాధ్యం

- పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న తులసిరెడ్డి

ప్రజాశక్తి-రాయచోటి

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో రాష్ట్రానికి తీరని అన్యాయం చేశారని, ప్రత్యేక హోదా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పిసిసి మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని చిత్తూరు రోడ్డు వైపు వున్న కెజిఎస్ ఫన్షన్ హాల్లో డిసిసి అధ్యక్షుడి ప్రమాణస్వీకారంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్‌రెడ్డి మోడీ భజన్‌రెడ్డిగా మారి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన ఘనత దక్కించుకున్నారని విమర్శించారు. ప్రత్యేక హోదా సాధించడంలో వైసిపి పూర్తిగా విఫలమైందన్నారు. ఈ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇచ్చే శక్తి, తెచ్చే శక్తి జాతీయ కాంగ్రెస్ పార్టీకే సాధ్యమన్నారు. వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు బిజెపిచేతిలో కీలుబొమ్మగా మారారని, ఈ నాలుగు పార్టీలకు వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఓడించి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. వచ్చే ఐదు రాష్ట్రాలు రాజస్థాన్ మధ్యప్రదేశ్ ఛత్తీస్‌ఘడ్, తెలంగాణ, మిజోరం సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ పవనాలు వీస్తున్నాయని, శుభ సూచికంగా కనిపిస్తున్నాయన్నారు. రాజంపేట పార్లమెంటరీ స్థానం కాంగ్రెస్ పార్టీకి కంచుకోట లాంటిదని, 16 సార్లు ఎన్నికలు జరిగితే 11 సార్లు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోని కంచుకోటగా మారిందని తెలిపారు. కేవలం టిడిపి రెండు సార్లు, వైసిపి రెండుసార్లు, ఇండిపెండెంట్ ఒకసారి మాత్రమే గెలుపొందారున్నారు. అనంతరం పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా షేక్ అల్లా బకాష్‌ను ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా అల్లా బకస్ మాట్లాడుతూ రాష్ట్ర అధిష్టానం తనపై నమ్మకంతో అధ్యక్ష పదవి బాధ్యత అప్పగించిందని, నమ్మకాన్ని వమ్ము చేయనని, ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా పార్టీ బలోపేతమే లక్ష్యంగా జిల్లాలో ప్రతి నియోజకవర్గం తిరిగి పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తానని పేర్కొన్నారు. ఈ పదవి రావడానికి సహకరించిన ప్రతి నాయకునికి ప్రతి కార్యకర్తకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ నజీర్ అహ్మద్, రాజంపేట బాధ్యులు గోసాల దేవి, కడప డిసిసి అధ్యక్షుడు గుండ్లకుంట శ్రీరాములు, తంబళ్లపల్లె కన్వీనర్ సోమశేఖర్ రెడ్డి, రాజంపేట కన్వీనర్ ఎంఎన్.చంద్రశేఖర్‌రెడ్డి, పీలేరు కన్వీనర్ రెడ్డి సాహెబ్, పుంగనూరు కన్వీనర్ రామచంద్ర, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ శాంతయ్య, రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షుడు మహమ్మద్ రఫీ, డిసిసి మైనార్టీ అధ్యక్షుడు మన్సూర్ అలీ ఖాన్, ఆర్‌టిఐ జిల్లా చైర్మన్ అమీర్ బాషా, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు చెన్నకృష్ణ, జిల్లా మీడియా చైర్మన్ నరేష్, పట్టణ అధ్యక్షుడు ఖాదర్ ఖాన్, యూత్ లీడర్ ఖాదరవల్లి, తాలూకా మహిళా అధ్యక్షురాలు రవణమ్మ, లక్కిరెడ్డిపల్లి మహిళా కాంగ్రెస్ నాయకులు మహబూబ్ జాన్, కాంగ్రెస్ లీడర్లు మహమ్మద్ రఫీ, దినకర్, గిరిబాబు పాల్గొన్నారు.



అగ్నిమాపక యంత్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

అగ్ని ప్రమాదాలను సమర్థవంతంగా ఎదుర్కోవాలి

- ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి-పీలేరు

నియోజకవర్గంలో సంభవించే అగ్ని ప్రమాదాలను సమర్ధవంతంగా నివారించడానికి వీలుగా కొత్త అగ్నిమాపక యంత్రాన్ని కేటాయించినట్లు పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. బుధవారం పీలేరు అగ్నిమాపక కేంద్రానికి కొత్తగా కేటాయించిన అగ్నిమాపక యంత్రాన్ని ఎమ్మెల్యే పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలోని ఒక్క పీలేరు నియోజకవర్గంలో మాత్రమే రెండు అగ్నిమాపక కేంద్రాలు ఉన్నాయని అన్నారు. పీలేరు నియోజకవర్గ కేంద్రం అవడంతో పాటు రెండు జాతీయ రహదారుల మధ్య ఉండడంతో పీలేరు అగ్నిమాపక కేంద్రానికి ఆదనంగా కొత్తగా మరో అగ్నిమాపక యంత్రాన్ని తీసుకు రావడం జరిగిందన్నారు. అన్నమయ్య జిల్లా డిడిఆర్ఎస్ అనిల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రం మొత్తానికి ఐదు అగ్నిమాపక యంత్రాలు వచ్చాయని ఎమ్మెల్యే చొరవతో పీలేరు మల్టీపర్పస్ టెండర్ అగ్నిమాపక యంత్రం మంజూరయ్యిందని చెప్పారు. పీలేరు అగ్నిమాపక కేంద్ర పరిధిలో ఎక్కడ ప్రమాదాలు సంభవించిన సిబ్బంది అప్రమత్తమై సకాలంలో ఘటన స్థలానికి చేరుకొని ప్రమాదాలను నివారించడానికి వీలుంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక అగ్నిమాపక అధికారి ఎస్.మస్తాన్, సహాయ అగ్నిమాపక అధికారి శ్యామ్, సిబ్బంది, పీలేరు జడ్పిటిసి ఏటి రత్న శేఖర్ రెడ్డి, జిల్లా పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎండి షఫీ, వైసిపి నాయకులు డాక్టర్ షేక్ హాబీబ్ బాష, మండల కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి, కంభం భాస్కర్ రెడ్డి, ఆనంద్, ఉదయ్, జిల్లా పర్యావరణ శాఖ బోర్డు డైరెక్టర్ షేక్ షాకీర్, పీలేరు ఎఎంసి చైర్మన్ ఎల్లయ్య, డైరెక్టర్ మునీర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

మద్యం, నాటుసారా నిర్మూలనకు చర్యలు

ప్రజాశక్తి-రాయచోటి

జిల్లాలో అక్రమ మద్యం నాటు సారా నిర్మూలనకు సమన్వయంగా కృషి చేయాలని కలెక్టర్ గిరీష సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం రాయచోటి కలెక్టరేట్లోని మినీ విసి హాల్లో స్పెషల్ ఎన్‌ఫోర్‌మెంట్, ఎక్సైజ్ శాఖ అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో గవర్నమెంట్ రిటైల్ ఔట్లెట్ షాపులు ఎన్ని, ఎన్ని బార్లు ఉన్నాయి, వాటి ద్వారా గత సంవత్సరం ఈ సంవత్సరం ఎంత రెవెన్యూ వస్తోంది తదితర విషయాలపై కలెక్టర్ అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో 109 గవర్నమెంట్ రిటైల్ అవుట్ లెట్ షాపులు ఉన్నాయని, 11 బార్లు ఉండగా ఇందులో ఒకటి టూరిజం ఫెసిలిటీ సెంటర్ బార్ ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. జిల్లాలో రాజంపేట, రైల్వేకోడూరులో రెండు వాకింగ్ మాల్స్ ఉన్నాయని తెలిపారు. 2022 సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది మొదటి త్రైమాసికం ఏప్రిల్ నుంచి జూన్ వరకు 3.6 శాతం, రెండవ త్రైమాసకం జూలై నుంచి సెప్టెంబర్ వరకు 1.24 శాతం అమ్మకాలు పెరిగినట్లు ఎక్సైజ్ శాఖ డిపిఇఒ షేక్ ఆయేషా బేగం కలెక్టరుకు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 19 గవర్నమెంట్ రిటైల్ అవుట్ లెట్ షాపులలో సేల్స్ తక్కువగా ఉన్న షాపులను రివ్యూ చేసి ప్రభుత్వ ఆదాయం పెంచేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ రాజ్ కమల్ మాట్లాడుతూ జిల్లాలో అక్రమ మద్యం, నాటు సారా నిర్మూలనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నాటు సారా తయారు చేస్తున్న వారిపై 106 కేసులు నమోదు చేసి195 మందిని అరెస్టు చేశామని, అక్రమ మద్యం 60 కేసులు రిజిస్టర్ చేయగా 19 మందిని బైండోవర్లు చేశామని, 68 మందిని అరెస్ట్ చేసినట్టు కలెక్టర్కు వివరించారు. జిల్లాలో మదన పల్లి, పిటిఎం, బి.కొత్తకోట, రామసముద్రం తదితర కర్ణాటక సరిహద్దు ప్రాంతాలలో ప్రత్యేక దృష్టి సారించి గట్టి నిఘా పెట్టినట్లు వివరించారు. సమావేశంలో ఎస్‌సిబి ఎక్సైజ్ సూపరింటెండెంట్ వి.శ్రీనివాసులు, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్లు చంద్ర హాస్, మనోహర్, వాసుదేవచౌదరి, ఎస్ఇబి ఇన్‌స్పెక్టర్ నాగమనమ్మ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాందాస్ చౌదరి

అభివృద్ధిని విస్మరించిన ఎమ్మెల్యే, చైర్‌పర్సన్

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లెలో ఎమ్మెల్యే, చైర్‌పర్సన్‌ల ఆధిపత్య పోరు అభివృద్ధికి శాపంగా మారిందని జనసేన పార్టీ రాయలసీమ కో-కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి అన్నారు. బుధవారం జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే, చైర్‌పర్సన్ మధ్య నెలకొన్న వివాదాలతో కౌన్సిల్ సమావేశాలు రద్దు కావడంతో సరికాదన్నారు. దీనిని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తూ త్వరలోనే కౌన్సిల్ సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజల సమస్యలను తీర్చకుపోతే జనసేన, టిడిపి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే పార్టీలకు, మతాలకు, కులాలకు అతీతంగా తీసుకుని ఎవరికీ ఇవ్వాలసిన గౌరవం వారికీ ఇస్తూ, అందరిని కలుపుకొని మదనపల్లి నియోజకవర్గం అభివృద్ధికి, పట్టణ అభివృద్ధికి తోడ్పాడాలన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం, జిల్లా జాయింట్ సెక్రటరీ గజ్జల రెడ్డెప్ప,మదనపల్లి రూరల్ అధ్యక్షులు గ్రానైట్ బాబు, రెడ్డెమ్మ, చంద్రశేఖర, గడ్డం లక్ష్మీపతి, జంగాల గౌతమ్, జయ, శంకర, విజయ్ కుమార్, గంగులప్ప, లవన్న, జనార్దన్, నరేష్ పాల్గొన్నారు.

కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి

- 4న జిల్లా సదస్సు జయప్రదం చేయండి
- వామపక్ష కార్మిక, రైతు సంఘాల నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న మనోహర్, నాగసుబ్బారెడ్డి

ప్రజాశక్తి-కడప అర్బన్

రైతు, కార్మికుల వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న నరేంద్రమోడీ ప్రభుత్వాన్ని సాగనంపాలని దేశవ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమంలో భాగంగా నవంబర్ 26, 27, 28వ తేదీలలో విజయవాడ రాజభవన్ వద్ద జరిగే మహాధర్నాలను జయప్రదం కోసం ఈనెల 4న కడప ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించే జిల్లా స్థాయి సదస్సును జయప్రదం చేయాలని వామపక్ష కార్మిక, రైతు సంఘాల జిల్లా ప్రధాన కార్యదర్శులు బి.మనోహర్, నాగసుబ్బారెడ్డి, కార్యదర్శులు దస్తగిరిరెడ్డి, ఎం.సుబ్బారెడ్డి, వి.అన్వేష్, డబ్ల్యూ రాము, రమణయ్య కోరారు. బుధవారం ఎఐటియుసి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపు మేరకు పంటలకు సమగ్ర ఉత్పత్తివ్యయానికి అదనంగా 50 శాతం కలిపి చట్టబద్ధ మద్దతు ధరలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. కౌలురైతులతో సహా రైతులందరికీ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పెంచి పంట రుణాలు అందించాలని కోరారు. కేరళలో మాదిరి రైతు రుణ ఉపసమన చట్టంను పార్లమెంట్‌లో చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక సంక్షేమాన్నికి నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని పేర్కొన్నారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌తో సహా ప్రభుత్వ రంగాన్ని అమ్మడాన్ని అడ్డుకోవాలని పేర్కొన్నారు. రాజ్యాంగ ప్రసాదించిన ప్రాథమిక హక్కులను రక్షించుకునేందుకు ఆందోళన చేపట్టాలని చెప్పారు. ఉపాధి హామీ పథకాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించాలని, తదితర అంశాలపై విజయవాడలో నవంబర్ 26, 27, 28వ తేదీలలో రాజ్ భవన్ ఎదుట మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దుష్టపరిపాలన చేస్తున్న మోడీ-బిజెపిని, జగన్-వైసిపి ప్రభుత్వాలను గద్దె దించేందుకు ప్రజానీకాన్ని చైతన్య పరుస్తామని పేర్కొన్నారు. లక్షల కోట్ల రూపాయల ప్రజా సంపదను అదాని, అంబానీలకు కేంద్ర ప్రభుత్వం దోచిపెడుతుందని పేర్కొన్నారు. కృష్ణా జలాల పంపిణీ సక్రమంగా లేదని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ విషయం తెలిసిన ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఏం మాట్లాడకపోవడం చాలా దుర్మార్గమని పేర్కొన్నారు. ప్రజా కంఠక ఉపా, దేశద్రోహం, మనీ ల్యాండ్ రింగు నిరారోపణలతో ప్రతిపక్ష నాయకులను, సంస్థలను వేధిస్తూ కేంద్ర ప్రభుత్వం రైతు కార్మిక విధానాలను అనుసరిస్తుందని పేర్కొన్నారు. ఒక క్షణం కుడా బిజెపికి పరిపాలన చేసే అర్హత లేదని స్పష్టం చేశారు. ఈ సదస్సులో భవిష్యత్ కార్యాచరణ రూపొందించినందుకు జిల్లా స్థాయిలో సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు వామపక్ష, కార్మిక, సంఘాల రాష్ట్ర నాయకులు హాజరవుతున్నట్లు చెప్పారు. సమావేశంలో కార్మిక సంఘం నాయకులు బాదుల్లా మదిలేటి, రవికుమార్ పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక అమీన్‌పీర్ దర్గా

- నవంబర్ 25 నుంచి ఉరుసు ఉత్సవాలు ప్రారంభం
- ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా, కడప జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు వెల్లడి



ఉరుసు ఉత్సవాల బ్యానర్‌ను ఆవిష్కరిస్తున్న ఉప ముఖ్యమంత్రి, కలెక్టర్, దర్గా పెద్దలు

ప్రజాశక్తి-కడప అర్బన్

అమీన్‌పీర్ దర్గా ఉరుసు ఉత్సవాలను కులమతాలకు అతీతంగా మతసామరస్యంతో కలిసికట్టుగా నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా, కలెక్టర్ వి.విజయ్ రామరాజు పిలుపునిచ్చారు. నవంబర్ నెల 25వ తేదీ నుండి నుండి డిసెంబర్ 1వ తేదీ వరకు జరుగనున్న ఉత్సవాలకు సంబంధించి బుధవారం స్థానిక అమీన్‌పీర్ దర్గాలోని ముషాయిరా హాల్‌లో ఉత్సవాల నిర్వహణ, ముందస్తు ఏర్పాట్లపై పీఠాధిపతి జనాబ్ ఆరిఫ్ ఉల్లా హుసేని అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అంజాద్ బాషా మాట్లాడుతూ శతాబ్దాల నాటి చరిత్ర కలిగిన ప్రఖ్యాత అమీన్‌పీర్ దర్గా ఉత్సవాలను మత సామరస్యాన్ని ప్రతిబింబించేలా ఉరుసు ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కోరారు. ముందస్తు ప్రణాళికతో కలెక్టర్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతోందన్నారు. దర్గా కమిటీ సభ్యులు, జిల్లా యంత్రాంగం అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల సమన్వయంతో ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ మన కడపలో మన పండుగగా భావించే కడప అమీన్‌పీర్ దర్గా ఉత్సవాలను అందరూ కలసి కట్టుగా పనిచేసి విజయవంతం చేయాలని అధికారులు, ప్రజా ప్రతినిధులను కోరారు. మళ్ళీ ఉరుసు మహోత్సవాలకు కొన్ని రోజుల ముందుగానే అన్నిరకాల ఉత్సవ ఏర్పాట్లను ఒక్కోశాఖ జిల్లా అధికారుల పర్యవేక్షణలో నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలీస్ శాఖ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేయాలని ఎక్కడా ఎలాంటి సంఘటనలకు తావివ్వకుండా గట్టి భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రస్తుతం కడప నగరంలో పలు రకాలైన అభివృద్ధి పనులు జరుగుతున్నందున ఆయా ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం తలెత్తకుండా అందుకు అనుగుణంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కమిటీ సభ్యులైన అధికారులకు సూచించారు. ఎస్పి సిద్దార్థ్ కౌశల్ మాట్లాడుతూ అమీన్‌పీర్ దర్గా ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా ఏర్పాట్లను చేయడం జరుగుతుందని తెలిపారు. నిర్దేశించిన ప్రాంతాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేస్తామన్నారు. అదనపు భద్రతా సిబ్బందిని కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఉరుసు నిర్వహణా ఏర్పాట్లకు సంబంధించి జిల్లా అధికార యంత్రాంగం నుండి చేపట్టాల్సిన కార్యక్రమాలపై తయారు చేసిన ఎస్‌ఒపిని పీఠాధిపతుల వారికి కలెక్టర్ సమర్పించారు. అనంతరం ఉరుసు ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ఎస్.బి.అంజాద్ బాషా, కలెక్టర్ విజయ్ రామరాజు, ఎస్పి సిద్దార్థ్ కౌశల్ ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు ఉరుసు మహోత్సవ బ్యానర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెసి జి.గణేష్ కుమార్, నగర కమిషనర్ సూర్య సాయిప్రవీణ్ చంద్, శిక్షణ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్‌ఒ గంగాధర్ గౌడ్, ఆర్‌డిఒ ధర్మచంద్రారెడ్డి, డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూష, నగర కార్పొరేటర్లు, దర్గా కమిటీ సభ్యులు గోవర్ధన్ రెడ్డి, హరిప్రసాద్, అమీర్‌బాబు, సుభాన్ బాషా, అహ్మద్ బాషా, రాష్ట్ర వేర్ హౌస్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కరీముల్లా, కడప మార్కెట్ యార్డు చైర్మన్ నాగయ్య, ఉరుసు ఉత్సవ కమిటీ సభ్యులు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఇంటింటికీ కుళాయి కనెక్షన్లు

ప్రజాశక్తి-రాయచోటి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జల్ జీవన్ మిషన్ పథకం అమలులో భాగంగా డిసెంబర్ 15 నాటికి జిల్లాలో ఇంటింటికి వందశాతం కుళాయి కనెక్షన్లు పూర్తి చేయాలని కలెక్టర్ గిరీష ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని మినీ వీడియో కానారేన్స్ హాల్లో జల్జీవన్ మిషన్ పథకం అమలుపై ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. పథకం అమలులో భాగంగా టెండర్ల దశ, సాధించిన ప్రగతి అంశాలపై ఇంజినీరింగ్ అధికారులతో చర్చించి పలు సూచనలు జారీ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాలను బాధ్యతాయుతంగా పూర్తి చేయాలని తెలిపారు. పథకం అమలులో ఏవైనా సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరించుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ ఇఇ, ఎఇలకు సూచించారు. కేటగిరి వారిగా లక్ష్యాలను సాధించి జిల్లాను అగ్ర పథాన నిలపాలని పేర్కొన్నారు. సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ పివి ప్రసన్నకుమార్, ఇఇలు, డిఇలు, ఎఇలు పాల్గొన్నారు.

అందరి సహకారంతో ప్రజాసేవే లక్ష్యం

- ప్రముఖ పారిశ్రామికవేత్త దాసిరిపల్లి జయచంద్రారెడ్డి



శ్రీకృష్ణ ఆలయానికి సాయం అందజేస్తున్న జయరామచంద్రారెడ్డి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

తంబళ్లపల్లె నియోజకవర్గంలో నిస్వార్ధ ప్రజా సేవకు అందరి సహకారంతో శ్రీకారంచుడుతామని ప్రముఖ పారిశ్రామికవేత్త నాయకుడు దాసిరిపల్లి జయచంద్రారెడ్డి పునరుద్ఘాటించారు. బుధవారం ఆయన తంబళ్లపల్లె నియోజకవర్గం కురబలకోట మండలం పిచ్చిలవాండ్లపల్లి, తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లె పంచాయతీ బేరి పల్లె గ్రామాల్లోవిస్త ృతంగా పర్యటించి పలు ఆలయాల నిర్మాణాలకు ఆర్థిక సాయం అందించారు. పలువురు అభాగ్యులను ఆదుకుని అభయహస్తం ఇచ్చారు. కొంగవారిపల్లి వద్ద శ్రీకృష్ణ భగవానుని ఆలయ నిర్మాణానికి తమ వంతు సాయంగా రూ.1.50 లక్షలు, కోసువారిపల్లి గ్రామంలోని బేరిపల్లిలో ఆలయ నిర్మాణానికి రూ.20 వేలు, కోసువారిపల్లిలో అనారోగ్యంతో బాధపడుతున్న హరి ప్రసాద్ రెడ్డికి వైద్య ఖర్చుల నిమిత్తం ఐదు వేల రూపాయలను ఆయా గ్రామ పెద్దలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన పూర్వీకుల సంస్కృతి సంప్రదాయాలను మరువరాదని నాటి వారి ఆనవాళ్ళైన పురాతన ఆలయాలు, గుళ్ళు, గోపురాలు పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనదేనని పేర్కొన్నారు. నాటి మన సంస్కృతి సంప్రదాయాలను నేటి తరం యువతకు ఆదర్శవంతంగా నిలిచేలా చూసే బాధ్యత మనదేనని పేర్కొన్నారు. తంబళ్లపల్లి నియోజకవర్గం కరువుకు పుట్టినిల్లుగా నిలిచి వలస పక్షులుగా రైతు కూలీలు మారడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా నాయకులు మారిన వారి తలరాతలు మాత్రం నేటికీ మారకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. నేడు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడం, కనీసం రైతు పండించే పంటకు పెట్టుబడి లేక అప్పులపాల వ్వడం పరిపాటిగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. తంబళ్లపల్లె నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి వైపు నడవాలంటే ముఖ్యంగా రైతు పండించిన పంటకు పెట్టుబడి, గిట్టుబాటు ధర, ఉపాధి హామీ రైతులకు అనుసంధానం, రైతులకు విరివిగా ఉచిత బోర్లు, డ్రిప్పులు, వ్యవసాయ పనిముట్లు సబ్సిడీతో ఎరువులు, విత్తనాలు, క్రిమిసం హారక మందులు అందజేయాల్సి ఉందన్నారు. విరివిగా పారిశ్రామిక వాడలు నిర్మించి, వృత్తి, విద్య, నైపుణ్యత పెంచి నిరుద్యోగ సమస్య నిర్మూలించాల్సి ఉంది. తంబళ్లపల్లె నియోజకవర్గంలోని 6 మండలాలలో ఎవరికి ఏ కష్టం వచ్చినా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి అన్నివేళలా ముందుంటానని ధీమాగా చెప్పారు. కార్యక్రమంలో తరుగు శివారెడ్డి, ముదివేడు మాజీ సర్పంచ్ వైజి రమణ, దాదంవారిపల్లి సర్పంచ్ డిఆర్ వెంకటరమణారెడ్డి, పిచ్చలవాండ్లపల్లి సర్పంచ్ సురేంద్ర, మాజీ వైస్ ఎంపిపి భూమిరెడ్డి, మంత్రి గిరిధర్ రెడ్డి, మార్కిరి ఆంజనేయ రెడ్డి, దాదం లోకనాథ్‌రెడ్డి, శంకర్ రెడ్డి, మామిడి గుంపుల ప్రభాకర్ రెడ్డి, మూడు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న విఆర్ఎస్ఎస్ నాయకులు

వాల్మీకి జయంతిని విజయవంతం చేయండి

- విఆర్ఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పొదల నరసింహులు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ఈ నెల 28న వాల్మీకి రిజర్వేషన్ సాధన సమితి (విఆర్ఎస్ఎస్) ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పొదల నరసింహులు స్పష్టం చేశారు. బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ వాల్మీ కుల ఆరాధ్య దైవం వాల్మీకి జయంతిని పురస్క రించుకొని స్థానిక చిత్తూరు బస్టాండులో ఈ నెల 28వ తేదిన పూజలు, పాలాభిషేకం, అన్నదానం చేయడం జరుగుతుందని తెలిపారు. దేశంలోని అత్యధిక రాష్ట్రాలలో ఎస్‌సి, ఎస్‌టిలుగా ఉన్న ఎపిలోని 5 జిల్లాలలో మాత్రం ఎస్టీలుగాను మిగిలిన 8 జిల్లాల్లో బిసిలుగా ఉండటం వలన జాతికి తీరని అన్యాయమన్నారు. ఎస్టీ రిజర్వేషన్ సాధించే వరకు వాల్మీకులు సమిష్టిగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. పండుగ వాతావ రణంలో ప్రతిగ్రామం,ప్రతి మండలం, ప్రతి నియోజకవర్గంలో వాల్మీకి జయంతిని నిర్వహించాలని కోరారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు మేసా మాలతి మాట్లాడుతూ వాల్మీకి రిజర్వేషన్ సాధనకు ఆజ్యం పోసిన పొదల నరసింహులు ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను అందరూ కలిసి చేసుకోవడం ద్వారా ఐక్యతను జాతి చెప్పి ఎస్టీ జాబి తాలో చేర్చే వరకు పోరాడుదామని పిలువునిచ్చారు. వాల్మీకి జయంతి వేడుకలకి సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మారా కృష్ణమూర్తి, మదనపల్లి పట్టణ అధ్యక్షుడు కొత్త ఉడుము శంకర, నియోజకవర్గ ఉపాధ్యక్షులు గౌరమ్మ, విఆర్ఎస్ఎస్ నాయకులు సూరి, మాచిరెడ్డి గారిపల్లి శ్రీరాములు, మల్లికార్జున, ఈశ్వర్, బార్లపల్లి రామకృష్ణ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

పిల్లల ఆరోగ్యంపై నిర్లక్ష్యం వద్దు : జడ్జి

ప్రజాశక్తి - కడప : పిల్లల పట్ల ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు వహించాలని ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఇన్చార్జి సెక్రటరీ ఎస్.కవిత ఆదేశించారు. బుధవారం ఆమె ప్రభుత్వ బాలుర వసతి గృహం, ప్రభుత్వ పరిశీలన గృహాన్ని సందర్శించారు. అక్కడ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. పిల్లలకు అందుకున్న వసతి సదుపాయాలు అడిగి తెలుసుకున్నారు. వంటశాలను, వసతి గదులను, రిజిస్టర్లను పరిశీలించారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవల పథకం 2015 వివరించారు. పిల్లల పట్ల ఎప్పటికప్పుడు తగు జాగ్రత్త వహించాలని ఆదేశించారు. జువెనైల్ జస్టిస్ చట్టం, న్యాయ సహాయం వంటి అంశాలను గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ బాలుర వసతి గృహం సూపరిండెంట్, వైద్యాధికారి, పిల్లలు పాల్గొన్నారు.



బస్టాండ్ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న వైసిపి నాయకులు

బస్టాండ్ నిర్మాణానికి భూమిపూజ

ప్రజాశక్తి-సుండుపల్లి

మండల కేంద్రం సుండుపల్లిలో 1.40 ఎకరాల్లో బస్టాండ్ నిర్మాణానికి వైసిపి నాయకులు బుధవారం భూమి పూజ చేశారు. బస్టాండ్ నిర్మాణం కోసం వైసిపి నాయకుడు యర్రపురెడ్డి అజయ్‌రెడ్డి స్థలాన్ని విరాళంగా ఇచ్చారు. రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి రూ.20లక్షలు ఎంపీ నిధులు మంజూరు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుండుపల్లిలో బస్టాండ్ నిర్మాణం కోసం మండల ప్రజలు ఎన్నో ఏళ్ల తరబడి ఎదురు చూశారని అన్నారు. అజయ్‌రెడ్డి బస్టాండ్ నిర్మాణానికి స్థలాన్ని విరాళంగా ఇవ్వడం హర్షణీయమన్నారు. గడప గడపకూ కార్యక్రమంలో ఎంపీ బస్టాండ్ నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానని హామీనిచ్చారని, ఆమేరకు రూ.20లక్షలు మంజూరు చేసి మాట నిలబెట్టుకున్నారని చెప్పారు. కార్యక్రమంలో యర్రపురెడ్డి అజయ్‌రెడ్డి, టూరిజం డైరెక్టర్ యర్రపురెడ్డి ఆకులరెడ్డి, మాజీ జడ్‌పిటిసి యర్రపురెడ్డి జయమ్మ, మండల కన్వీనర్ యర్రపురెడ్డి ఆనందరెడ్డి, వైసిపి నాయకులు మదన్ రెడ్డి, అరుణరెడ్డిలు పాల్గొన్నారు.

నేడు బాలయ్యగారిపల్లెలో గడప గడపకూ..

ప్రజాశక్తి-కలకడ

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బాలయ్యగారిపల్లె పంచాయతీలో నిర్వహిస్తున్నట్లు వైసిపి మండల పార్టీ కన్వీనర్ కమలాకర్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని బాలయ్య గారిపల్లె పంచాయతీ పరిధిలో ఉన్న పెండ్లి మర్రి వాండ్లపల్లె, నల్లగుట్ట పల్లె, అచ్చిరెడ్డి వారిపల్లి, తోటపల్లి, జరిగెడ్డ, దిగువ పాలెం, ఆరి పెంట దిన్నె, తూర్పు పడ్డిపల్లి, ఇర్రి వాండ్లపల్లి, నాయన వారి పల్లి, ఆదిమడకలవారిపల్లి, ఆదిమడకలవారిపల్లి దళితవాడలో గురువారం ఉదయం 6 గంటల నుండి నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు, సచివాలయం సిబ్బంది, సర్పంచులు, ఎంపిటిసిలు హాజరు కావాలని ఆయన కోరారు.

పార్టీ శ్రేణులకు టిడిపి అండగా ఉంటుంది

ప్రజాశక్తి-నిమ్మనపల్లి



శ్రీపతిని పరామర్శిస్తున్న టిడిపి నాయకులు

టిడిపి నాయకులు, కార్యకర్తలకు టిడిపి అధిష్టానం ఎప్పుడూ అండగా ఉంటుందని రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ అన్నారు. టిడిపి నాయకులు, నిమ్మనపల్లి ప్రభుత్వ ఆస్పత్రి మాజీ చైర్మన్ శ్రీపతి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. బుధవారం రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్, రాష్ట్ర రైతు కార్యనిర్వాహక కార్యదర్శి రాటకొండ మధుబాబు, టిడిపి నాయకులతో కలిసి ఆయనను పరామర్శించారు. పార్టీ కోసం చురుగ్గా ఉంటూ, నిరంతరం కృషి చేస్తున్న నాయకుడు శ్రీపతి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కొండమ్మరిపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు కృష్ణ, తాళ్ల మధు, చెన్నం రాజశేఖర్ పాల్గొన్నారు.

నేడు పుల్లంపేట మండల సమావేశం

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల సాధారణ సర్వసభ్య సమావేశాన్ని ఎంపిపి ముద్దా బాబుల్ రెడ్డి అధ్యక్షతన గురువారం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ రమణారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల సమావేశం మండల పరిషత్ సభా భవనంలో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల స్థాయి అధికారులు తమ పరిధిలోని అభివృద్ధి నివేదికలను సమావేశానికి తీసుకురావాలని సూచించారు. సర్పంచులు, ఎంపిటిసిలు, కో-ఆప్షన్ సభ్యులు, ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు. అన్ని శాఖల అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలను తీసుకురావాలని సూచించారు.



మృతుని భార్యకు నగదును అందిస్తున్న సచివాలయం సిబ్బంది

వైఎస్ఆర్ బీమా అందజేత

ప్రజాశక్తి-బి.కొత్తకోట

మృతి చెందిన బాధితుడి భార్యకు వైఎస్ఆర్ బీమా ద్వారా తక్షణ సహాయం కింద రూ.10 వేలను సచివాలయ సిబ్బంది అందించారు. వివరాల్లోకి వెళితే బి.కొత్తకోట నగర పంచాయతీ,శంకరం వారిపల్లె సచివాలయం-1 పరిధిలో నివసిస్తున్న మెడికల్ స్టోర్ యస్.ఖాదర్‌బాషా అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి, కమిషనర్ పి.ఆర్ మనోహర్‌ల ఆదేశాల మేరకు సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ మోలా, సచివాలయం కన్వీనర్ జి.చాంద్ బాషాలు స్థానిక వాలంటీర్ ద్వారా ఇంటికి వెళ్లి మృతుడి భార్య యస్.ముబారక్ కి నగదును అందించారు.

మూడు రోజుల్లో నోటీసులు

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-గాలివీడు

మండల పరిధిలోని గోరాన్‌చెరువు గ్రామ పరిధిలో అక్రమ లేఅవుట్ నిర్మించుకున్న వారికి మండల సమావేశంలో వారం రోజుల్లో నోటీసులు ఇస్తామని చెప్పిన ఎంపిడిఒ శేఖర్‌నాయక్ బుధవారం ప్రజాశక్తి దినపత్రికలో ప్రచురితమైన 'అక్రమ లేఅవుట్‌పై చర్యలేవి' కథనానికి స్పందించారు. ఈనెల జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా నోటీసులు అందించలేక పోయామని మూడు రోజుల్లో పంచాయతీ కార్యదర్శుల ద్వారా అక్రమ లేఅవుట్‌లను నిర్మించిన వారికి నోటీసులు అందిస్తామని ఎంపిడిఒ తెలిపారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై రక్షణభేరి : సిపిఎం

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఎం ఆధ్వర్యంలో ప్రజారక్షణ భేరి కార్యక్రమం పేరుతో బస్సు యాత్ర నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జమ్మలమడుగు కార్యదర్శి వీరనాల శివనారాయణ తెలిపారు. ఆ మేరకు బుధవారం పాత బస్టాండ్ వద్ద సిపిఎం జెండా స్తూపం వద్ద కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శివనారాయణ మాట్లాడుతూ జిల్లాలో బద్వేలు, మైదుకూరు, కడప ప్రాంతాల్లో బస్సు యాత్ర జరుగుతున్నదని, ప్రజలు జయప్రదం చేయాలని కోరారు. రాష్ట్రానికి సంజీవని అయిన ప్రత్యేకహోదా మరిచారన్నారు. మోడీ అదానీ, అం బానీ వంటి కార్పొరేటు దిగ్గజాలకు ఊడిగం చేస్తున్నారని విమర్శించారు. పాద యాత్రలో జగన్ ఇచ్చిన హామీలను మరిచి కేవలం బటన్ నొక్కుడు కార్యక్రమం మాత్రమే మొదలు పెట్టారన్నారు. అభివృద్ధి సంక్షేమం కరవైందన్నారు. ప్రజా రక్షణ భేరి కార్యక్రమం ప్రజల వద్దకు రానున్నదని తెలిపారు. జిల్లాలో నవంబర్ 1న బస్సు యాత్ర చేరుకుంటుందన్నారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో హుస్సేన్, శేఖర్, రాజేంద్ర, రాజేష్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి



ట్రాఫిక్ నిబంధనలపై ఆటో డ్రైవర్లకు అవగాహన పోలీసులు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

ప్రమాదాల నివారణే ధ్యేయంగా భావించి పనిచేస్తున్నట్లు ఓఎస్ఐ బొజ్జనాయక్ తెలిపారు. బుధవారం రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా స్థానిక దిగువ బస్టాండ్ వద్ద ఆటో డ్రైవర్లకు రోడ్డుభద్రతా నియమాలపై అవగాహన కల్పిస్తూ లైసెన్సులు, ఇన్సూరెన్సులు డ్రైవర్లు తమ వద్ద ఉంచుకోవాలని తెలిపారు. ఎస్.ఐ.రామ్మోహన్ ఆదేశాల మేరకు జాతీయ రహదారిపై స్థానిక పోలీస్ స్టేషన్ ఎదుట లారీలు, కార్లు, ఇతర వాహనాల డ్రైవర్లు సుదూర ప్రాంతాల నుండి వస్తూ వేకువ జామున నిద్రలోకి జారుకుని ప్రమాదాలు జరిగేందుకు అవకాశాలు ఉన్నందున వారిని ఆపి నిద్ర నుండి మేల్కొల్పేందుకు ఇలాంటి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. దీని వలన కొంతవరకు ప్రమాదాలను నియంత్రించేందుకు అవకాశాలు ఉన్నట్లు తెలిపారు.కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రవీందర్ నాయక్ పాల్గొన్నారు. **నందలూరు :** ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఎస్ఐలు శంకర్‌నాయక్, రాముడు లు సూచించారు. బుధవారం సాయంత్రం ద్విచక్ర వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెల్మెట్ ధరించని ఎడల ప్రమాదం జరిగితే కలిగే నష్టం గురించి వాహనదారులకు క్షుణ్ణంగా వివరించారు. వాహన రికార్డులను వాహనంలో ఉంచుకోవాలని, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారు, మైనర్ పిల్లలు వాహనాలు నడపడం చేయరాదని. ట్రాఫిక్ రూల్స్, రెగ్యులేషన్ తప్పక పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రాజగోపాల్, పోలీసులు శ్రీనివాసులు, మహేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎంపిడిఒ

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

మండలంలో ప్రముఖ సయ్యద్‌షావల్లి దర్గా రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే నవాజ్ బాషా బుధవారం స్థానిక వైసిపి నాయకులు విజయ్ కుమార్ రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ, మైనార్టీ నాయకులుతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన సయ్యద్‌షా వలి దర్గాకు కుల, మతాలకు అతీతంగా జిల్లా నుంచే కాక, ఇతర రాష్ట్రాల నుంచి కూడా అనేకమంది సందర్శిస్తుంటారని తెలిపారు. ప్రతిరోజు వందల సంఖ్యలో భక్తులు ఇక్కడికి వచ్చి ప్రార్థనలు చేసుకుంటారని అన్నారు. అటువంటి పుణ్యక్షేత్రానికి సరైన రోడ్డు మార్గం లేక భక్తులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. శాశ్వత పరిష్కారంగా ప్రభుత్వం ముందుకు వచ్చి భక్తుల అవసరాలను గుర్తించి సుమారు రూ.96 లక్షలు వెచ్చించి గంగాపురంపల్లి నుంచి సయ్యద్ షా వలి దర్గా వరకు సిమెంటు రోడ్డు నిర్మాణ పనులను చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు సదాశివరెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్ రెడ్డి,ఎంపీపీ నరసింహులు, వైస్ ఎంపిపి జయప్రకాశ్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ, మైనారిటీ నాయకులు హోటల్ రఫీ, రషీద్ ఖాన్, బాబ్జాన్, ఖాసిం ఖాన్, కదిరుల్ల, మండల సచివాలయాల కన్వీనర్ రామమోహన్ రెడ్డి,జీవీ రమణారెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు, ఎంపిడిఒ శేషగిరిరావు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-నిమ్మనపల్లి



రోగులకు కంటి అద్దాలను, మందులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా

ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే నవాజ్‌బాషా పేర్కొన్నారు. బుధవారం మండలంలో ఆయన పర్యటించారు. కొండయ్యగారిపల్లి సచివాలయం వద్ద నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి సర్పంచు ఆర్.వరలక్ష్మి, శశిధర్‌రెడ్డి, ఎంపిపి నరసింహులు, సింగిల్ విండో అధ్యక్షులు రెడ్డి శేఖర్‌రెడ్డి, వైస్‌ఎంపిపి జయప్రకాశ్‌రెడ్డిలతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ప్రజల సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. ప్రజల అభ్యున్నతికి అనేక కార్యక్రమాలను చేపడుతూ ముందుకు సాగుతున్నారని తెలిపారు. ప్రతి గ్రామంలో వైద్య ఆరోగ్య సిబ్బంది, వాలంటీర్లు పలుమార్లు ప్రజల ఆరోగ్యాన్ని సర్వే చేసి, మంచానపడ్డ వారిని గుర్తించి, అటువంటి వారికి వైద్య బృందమే నేరుగా ఇంటికి వెళ్లి వైద్య పరీక్షలను, వైద్య సేవలను అందించి, మందులను పంపిణీ చేసేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గ్రామీణ స్థాయిలోనే జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహించి, మహిళలకు, వృద్ధులకు, కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి, బిపి, షుగర్ వంటి సమస్యలు కలిగిన వారికి పరీక్షలు చేసి వైద్య సేవలు అందిస్తున్నట్లు వివరించారు. ప్రతి ఒక్కరూ జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేక వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు సదాశివరెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ రామమోహన్ రెడ్డి, ఎంఎ డిఒ శేషగిరిరావు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమేష్ బాబు, డాక్టర్ దీక్షితారాణి, తహశీల్దార్ సిఆర్.మంజుల,ఎంపిటిసిలు పాల్గొన్నారు.

ల్యాబ్ టెక్నీషియన్‌పై చర్యలు తీసుకోండి: ఎమ్మెల్యే

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బదిలీపై వచ్చినప్పటి నుంచి ల్యాబ్ టెక్నీషియన్ నాగేంద్ర విధులకు గైరహాజరవుతున్నారని, తద్వారా వివిధ రకాల పరీక్షలను చేయించుకోవడానికి ప్రజలు ఇబ్బంది పడుతున్నట్లు గుర్తించారు. దీనిపై స్థానిక మెడికల్ ఆఫీసర్‌ను విచారించగా అతను విధులకు హాజరు కావడం లేదని, నెల రోజుల నుంచి జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాల్లో కూడా కనీసం ఒక్కరోజు కూడా హాజరు కాలేదన్నారు. విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ల్యాబ్ టెక్నీ షియన్ నాగేంద్రపై తక్షణ చర్యలు తీసుకోవాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమేష్ బాబును, జిల్లా వైద్య శాఖ ఉన్నతాధికారులను నవాజ్‌బాషా ఆదేశించారు. తక్షణం అతనిపై చర్యలు తీసుకో వాలని, ప్రజలకు ల్యాబ్ టెక్నీషియన్ అందు బాటులో ఉండాలని ఆదేశించారు. **రాజంపేట అర్బన్ :** మండల పరిధిలోని ఊటుకూరు గ్రామపంచాయతీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో ఊటుకూరు ఎంపిటిసి నాగ చంద్రశేఖర్‌రెడ్డి, ఊటు కూరు సర్పంచ్ పల్లెపాగు ఈశ్వరయ్య, పంచాయతీ కార్యదర్శి జె.బాలకుమార్‌ల ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా ఎంపిడిఒ ఫణి రాజకుమారి, ఎఒ బాలమునిస్వామి, ఊటుకూరు ఎంపిటిసి నాగచంద్రశేఖర్ రెడ్డి, మండల కన్వీనర్ రామ్మోహన్ నాయుడు, పంచాయితీ కన్వీనర్ నాగేశ్వం రెడ్డి, వైసిపి నాయకులు దాసరి పెంచ లయ్య పాల్గొన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయ కులు సుబ్బ రాయుడు, స్టోర్ శీను, వెంకటయ్య, సచివా లయ సిబ్బంది పాల్గొన్నారు. **పీలేరు:** రోగుల దగ్గరకే ప్రభుత్వం మెరుగైన వైద్య, ఆరోగ్య సేవలు అందుబాటులోకి వచ్చినట్లు పీలేరు సర్పంచ్ జీనత్ షఫి తెలిపారు. బుధవారం స్థానిక మోడల్ కాలనీలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజం కోసం వివిధ ఆరోగ్య సమస్యలతో బాధ పడుతున్న రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, వైద్య నిపుణులతో చికిత్సలు, సలహాలు, సూచనలు అందిస్తూ వారికి మందులు ఇస్తు న్నట్లు చెప్పారు. జగనన్న ఆరోగ్య సురక్షను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవానలి సూచించారు. వైద్యనిపుణులు డాక్టర్ శివయ్య, డాక్టర్ కార్తీక్ కుమార్, డాక్టర్ చంద్రశేఖర్ నాయక్, డాక్దర్ దీప పాల్గొని రోగులకు చికిత్సలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీలేరు పంచాయతీ ఇఒ రెడ్డిప్రసాద్‌రెడ్డి, తలుపుల పిహెచ్‌సి పారమె డికల్ సిబ్బంది, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ అధికారులు, సచివాల అధికారులు, వాలంటీర్లు పాల్గొన్నారు. **గాలివీడు :** ప్రజలందరి ఆరోగ్యం కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని వైస్‌ఎంపిపి మిట్టపల్లి యదుభుషన్‌రెడ్డి పేర్కొన్నారు. అరవీడు గ్రామ సచివాలయం వద్ద సర్పంచ్ రెడ్డమ్మ అధ్యక్షతన జరిగిన ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు కార్యక్రమంలో వైస్ ఎంపిపి2 గాలి శ్రీనివాసులు, మాజీ వైస్ ఎంపిపి రమేష్ కుమార్‌రెడ్డి కో-ఆప్షన్ నెంబర్ నిజాం వెంకట్‌రెడి, ఎంపిడిఒ శేఖర్‌నాయక్ వైద్యులు ఎఎన్‌ఎంలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం : జెసి

ప్రజాశక్తి-గుర్రంకొండ

ప్రజాసమస్యల పరిష్కారం కోసం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని గుర్రంకొండలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జెసి పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి సంబంధిత అధికారులకు బదిలీ చేశారు. మండలము నుంచి వచ్చిన 75 అర్జీలను స్వీకరించారు. ఇందులో 56 రెవెన్యూ సంబంధించి, 19 వివిధ శాఖల సమస్యలను ప్రజలు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈసందర్భంగా జెసి మాట్లాడుతూ ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి సద్రిన్, ముక్తియార్ అలీఖాన్, మండల ప్రత్యేక ఆహ్వానితులు యోగేంద్ర, సర్పంచ్ జమీర్ అలీఖాన్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

30న మండల స్థాయి ప్రతిభ పరీక్ష

ప్రజాశక్తి - ఖాజీపేట

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 8, 9, 10 తరగతి విద్యార్థులకు ఈనెల 30న మండలస్థాయి డాక్టర్ బీరం విశ్వనాథరెడ్డి మెమోరియల్ టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించనున్నట్లు ట్రస్టు నిర్వాహకులు బీరం మల్లారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోటీ పరీక్ష ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పరీక్ష ఉదయం 10గంటల నుంచి గంటన్నరపాటు ఉంటుందన్నారు. ఆసక్తిగల విద్యార్థులు 90590 76177 నెంబర్‌ను సంప్రదించాలన్నారు. పోటీలో పాల్గొనే విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని కూడా సంప్రదించవచ్చని అన్నారు. ప్రతిభ పరీక్షలో విజయం సాధించిన విద్యార్థులకు ప్రశంసాపత్రంతోపాటు రూ.5000, రూ.3000, రూ.2000 నగదును అందజేయనున్నట్లు వివరించారు.

నకిలీ ఎరువులు విక్రయిస్తే చర్యలు

ప్రజాశక్తి - వేంపల్లె

నకిలీ విత్త నాలు, ఎరువులు విక్రయిస్తే అలాంటి దుకాణాల యజ మానులపై చర్యలు తీసుకుంటామని భూ సం రక్షణ విభాగపు సహాయ వ్యవసాయ సంచాలకులు అనిత తెలిపారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదేశాలు మేరకు బుధవారం వేంపల్లె మండల పరిధిలో ఉన్న ఫెర్టిలైజర్స్ దుకాణాలను అనిత, ఎఒ రాజేంద్రప్రసాద్ తనిఖీలు చేశారు. రికార్డులను పరిశీలించారు. పురుగు మందులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి లేని పురుగుల మందులను, ఎరువులు, విత్తనాలను అమ్మరాదన్నారు. రైతులకు విక్రయించే ఎరువులు, పురుగు మందులకు సంబంధించి రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. రైతులకు తప్పకుండా బిల్లులు ఇవ్వాలని కోరారు. ఎంఆర్‌పికే పురుగు మందులు విక్రయించాలన్నారు. స్టాక్ రిజిస్టర్ లేకపోతే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో చక్రాయపేట ఎఒ నవంత్‌బాబు, ప్రసాద్, ఎఇఒలు, విఎఎలు పాల్గొన్నారు.

కమిషనర్ ఉత్తర్వులను అమలు చేయాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

పాఠశాల విద్యకమిషనర్ ఉత్తర్వులను ప్రయివేట్ స్కూల్ యాజమాన్యాలు అమలు చేయాలని ప్రయివేట్ టీచర్స్ ,లెక్చరర్స్ సంఘ రాష్ట్ర కన్వీనర్ గడ్డం రాజు బుధవారం ఓ ప్రకటనలో కోరారు. ఈ నెల 17న పాఠశాల విద్య కమిషనర్ ప్రయివేట్ స్కూల్ యాజమాన్యాలతో విజయవాడలో సమావేశం నిర్వహించారని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రయివేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేస్తున్న టీచర్లు, నాన్ టీచింగ్ సిబ్బందికి న్యాయపరంగా రావలసిన వాటిని ఖచ్చితంగా ఇప్పించేలా ఆర్‌జెడి, డిఇఒలు చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఉత్తర్వులు ఇచ్చారన్నారు. బ్యాంకు ఖాతాల ద్వారా జీతం ఇవ్వాలన్నారు.



చలో విజయవాడ కరపత్రాలు విడుదల చేస్తున్న ఎపిటిఎఫ్ నాయకులు

చలో విజయవాడ జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కలికిరి

చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ఏపీటీఎఫ్ అన్నమయ్య జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి లు మహ్మద్ ఇలియాజ్, కుమార్ యాదవ్ లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కలికిరి లో ఉపాధ్యాయులుతో సమావేశమై ధర్నా పోస్టర్లను ఆవిష్కరించారు. ఈనెల 29న ఆదివారం విజయవాడలో ఉపాధ్యాయుల హక్కులు సాధన కోసం, పాత పెన్షన్ విధానం అమలు కోరుతూ, సంవత్సరాలుగా పెండింగ్ పెట్టిన బకాయిలు చెల్లించాలని జిల్లా అధ్యక్షులు మహ్మద్ ఇలియాజ్ డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కుమార్‌యాదవ్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల అన్ని సమస్యల పరిష్కారం కోరుతూ విజయవాడలో ఎపిటిఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా, నిరసన చేపట్టడం జరుగుతుందన్నారు.ఉపాధ్యాయ ఉద్యోగులకు తీవ్రనష్టం కలిగించే జిపిఎస్ విధానాన్ని బలవంతంగా రద్దుతున్న ప్రభుత్వ నియంతృత్వ వైఖరిని నిరసిస్తూ ధర్నా చేపట్టుటకు రాష్ట్ర కార్యవర్గం సిద్ధం కావడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లికార్జున, బాలాజీ, రమణ, ఖాదర్ వల్లి, రాజిరెడ్డి, రెడ్డెప్ప, శివప్రసాద్ సంషుద్దీన్, సుబ్రమణ్యం, శంకర్ పాల్గొన్నారు.

నేత్రదానం.. ఇద్దరు అంధులకు వెలుగు

పులివెందుల టౌన్ : నేత్రదానం ఇద్దరు అంధులకు వెలుగునిస్తుందని స్నేహిత అమృత హస్త సేవాసమితి అధ్యక్షులు ముమ్మిల రాజు పేర్కొన్నారు. పట్టణంలోని సరస్వతి వీధికి చెందిన పెద్దారెడ్డి రామసుబ్బమ్మ మంగళవారం రాత్రి మరణించడంతో కుమారులు బ్రహ్మానందరెడ్డి, శ్రీరామరెడ్డి, కోడళ్ళు సావిత్రి, కష్ణవేణి, మనవళ్ళు జగన్‌మోహన్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, మానవరాళ్లు సుచిత్ర, యమున వారి బంధువు పట్టణంలోని డాక్టర్ శ్రీ సిరి నేత్రదానంపై అవగాహన కల్పించడంతో వారు రామసుబ్బమ్మ నేత్రదానానికి అంగీకరించారు.

క్రైం కార్నర్



తప్పిపోయిన బాలుడిని అతని తండ్రికి అప్పగిస్తున్న ఎస్ఐ రహీముల్లా

తప్పిపోయిన బాలుడి గుర్తింపు

ప్రజాశక్తి-కలికిరి

తప్పిపోయిన బాలుని గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించినట్లు ఎస్ఐ రహీముల్లా తెలిపారు. ఈనెల 12న ఇంటి నుంచి హాస్టల్ కి వెళ్తానని చెప్పి వెళ్లిన 8వ తరగతి విద్యార్థి కలికిరి నితిన్ కుమార్ రెడ్డి(12) అనే బాలుడు హాస్టల్ కి వెళ్లకుండా కనిపించకుండా పోయాడని అన్నారు. బాలుడి తండ్రి ప్రసాద్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. ఆ బాలుడు వాయల్పాడు తదితర ప్రాంతాల్లో సంచరిస్తూ, కర్నూలుకు వెళ్లినట్లు గుర్తించామన్నారు. కలికిరి పోలీసులు కర్నూలుకు వెళ్లి తప్పిపోయిన బాలుడిని కర్నూలు పోలీసుల సహకారంతో అదుపులోకి అతని తండ్రి ప్రసాద్ రెడ్డికి అప్పగించామన్నారు. కార్యక్రమంలో కలికిరి ఎఎస్ఐ మధుసూదనాచారి, హెడ్ కానిస్టేబుల్ ఆలీ పాల్గొన్నారు.

ఉరి వేసుకుని యువకుడి బలవన్మరణం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్



ఆత్మహత్యకు పాల్పడిన రాజేష్

ఉరి వేసుకుని యువకుడు మృతి చెందిన పట్టణంలోని బసివి కొండలో జరిగింది. రూరల్ సిఐ సత్యనారాయణ తెలిపిన వివరాల మేరకు.. కలికిరి మండలం, మేడుకుర్తి సమీపంలోని ఆశాధివారిపల్లికు చెందిన డి.రెడ్డయ్య కుమారుడు రాజేష్ (23) అదే గ్రామానికి చెందిన వైష్ణవిని ఆరు నెలల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకున్నాడని చెప్పారు. స్వగ్రామంలో ఉంటే పెద్దలతో ప్రమాదం ఉందని భావించి మదనపల్లికి వచ్చేసి పుంగనూరు రోడ్డులోని బసివి కొండలో ఓ అద్దె ఇంట్లో నివాసముంటున్నారని తెలిపారు. రాజేష్ భవన నిర్మాణం పనులు చేస్తూ భార్యను పోషించేవాడని చెప్పారు.రాజేష్ తన భార్యతో తిరిగి ఊరికి పోదామని చెప్పడంతో ఇద్దరి మధ్య విభేదాలు వచ్చినట్లు చెప్పారు. మంగళవారం కూలి పనుల డబ్బులు రావడంతో భర్త ఆ డబ్బుతో రాత్రి పది గంటలకు ఇంటికి వచ్చాడని చెప్పారు. తను రాగానే కలిసి భోజనం చేయాలని కోరడంతో అతను నిరాకరించడంతో ఇద్దరి మధ్య మనస్పర్ధలతో చెరోవైపు పడుకున్నారని తెలిపారు. అర్ధరాత్రి సమయంలో రాజేష్ భార్య చీరతో గదిలోని ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. ఆలస్యంగా గుర్తించిన భార్య భర్త ఉరి వేసుకుని చనిపోవడం చూసి కేకలు వేయడంతో స్థానికులు గుమిగూడి ఘటన స్థలాన్ని పరిశీలించి సమాచారాన్ని మదనపల్లి రూరల్ పోలీసులకు సమాచార మిచ్చారని అన్నారు. పోలీసు సిబ్బందితో ఘటన స్థలం వద్దకు చేరుకుని చనిపోయిన రాజేష్ మృతదేహాన్ని పరిశీలించామన్నారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించినట్లు చెప్పారు.రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చోరీ కేసులో నిందితులు అరెస్టు

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని అనంతయ్యగారిపల్లి గేటు కాలనీలో ఓ వృద్ధురాలి మెడలో నుంచి ఏడు గ్రాముల బంగారు సరుడును దొంగిలించినట్లు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ రఘురాం తెలిపారు. బుధవారం పుల్లంపేట బైపాస్ రోడ్డు వైఎస్ఆర్ సర్కిల్ వద్ద వాహనములు తనిఖీ చేస్తుండగా కోడూరు వైపు నుంచి ఇద్దరు అనుమానాస్పద వ్యక్తులు పల్సర్ మోటార్ బైక్ పై వచ్చిన ఇద్దరూ పోలీసులను చూసి తడబడుతూ ఆపకుండా నేరుగా వెళ్లిపోతుండటంతో పోలీసులు అప్రమత్తమై వారిని అదుపులోకి తీసుకొని విచారించినట్లు తెలిపారు. ఈనెల 21న అనంతయ్య గారి పల్లి గేటు కాలనీలో నిద్రిస్తున్న వృద్ధురాలి మెడలో నుంచి సరుడును దొంగనుంచినట్లు నిందితులు ఒడిసె వినయ్, పిట్లూరి వెంకటాద్రిలు ఒప్పుకున్నారు. మోటారు బైక్ రికార్డులను అడగగా రైల్వే కోడూరు టౌన్ కృష్ణా నగర్‌లో ఈనెల 19న రాత్రి సమయం ఒక ఇంటి వద్ద పార్కింగ్ చేసి ఉండగా దొగిలించారని అన్నారు. అదే బైక్ ట్యాంక్ కవర్లో ఐదు మొబైల్ ఫోన్లు, ఏడు గ్రాముల తెగిపోయిన సరుడు ఉండగా వారి నుండి రికవరీ చేసి ఇరువురిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.



నిందితుల అరెస్టు చూపుతున్న ఎస్ఐ రఘురాం